# కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో రైతుల హక్కుల పరిరక్షణ

-రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన -ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ






కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, పాల్గొన్న రైతులు, ప్రజలు

**పుట్లూరు, జనవరి 8 ప్రభాతవార్త**

రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం రాజముద్రతో రైతులకు భూ హక్కు పాసుపుస్తకాలను అందచేస్తోందని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. పుట్లూరు మండలం సూరేపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో భూమే ప్రాణంగా బతికే రైతులకు భూ సమస్యలు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2026 నూతన సంవత్సరం కానుకగా రైతులకు ప్రభుత్వ రాజముద్ర కలిగిన పాసుపుస్తకాలు అందచేయడం పట్ల రైతుల ముఖంలో ఆనందం వెల్లి విరుస్తోందన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యలను తగ్గించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారిన చివరకు గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కూడా ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పాసుపుస్తకాలు పంపిణీ చేశారని కానీ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ప్రచార ఆర్భాటాల కోసం రైతుల పాసుపుస్తకాల మీద రైతు పొలాల్లోని సర్వే రాళ్ల మీద తన బొమ్మను వేసుకొని వేలకోట్ల ప్రభుత్వం ధనాన్ని వృధా చేశారన్నారు. ప్రచార ఆర్భాటాలకు దుర్వినియోగం చేసిన ప్రభుత్వ సొమ్మును గ్రామాల అభివృద్ధి కొరకు ఎందుకు వాడలేదని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకువచ్చి రైతులను మరింత ప్రమాదంలోకి తీసుకుపోయే విధంగా జీఓ తీసుకొచ్చారన్నారు. ఎన్నికలకు ముందు ఈ జీఓను రద్దు చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే రెండవ సంతకంతోనే వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం గ్రామాల్లో రీ సర్వే నిర్వహించి రైతులకు సంబంధించిన అన్ని హక్కులు కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రెట్టింపు పెన్షన్లు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుపరిపాలనను అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించి స్వేచ్ఛ వాతావరణాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అంతేగాకుండా తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో 67 లక్షల మంది విద్యార్థులకు వారి తల్లుల ఖాతాలో దాదాపు పదివేల కోట్లకు పైగా నిధులు జమ చేశామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేల చొప్పున మూడు దఫాలుగా వారి ఖాతాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకారంతో నిధులు మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ఇవే కాకుండా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఓ అలివేలమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసులునాయుడు, బాలరంగయ్య, గోవర్ధన్‌రాజు, కులశేఖర్‌రెడ్డి, శివరామయ్య, రామాంజి, వేణు, గోపాల్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, చంద్ర, సత్యంరెడ్డి, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు ఏం మాట్లాడినా నేను ఒప్పుకుంటా

-కానీ మాట్లాడే భాష మాత్రం మార్చుకోవాలి

-ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిపై జె.సి ప్రభాకర్‌రెడ్డి ఫైర్

**తాడిపత్రిఅర్బన్, జనవరి 8 ప్రభాతవార్త**



జె.సి ప్రభాకర్‌రెడ్డి

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాటలు చిలుక పలుకుల్లా ఉన్నాయని, ఒక పార్టీలో కొనసాగాలంటే ఉన్నదొకటి లేనిది ఒకటి మాట్లాడాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి వ్యంగ్యంగా పేర్కొన్నారు. వెంకటరామిరెడ్డికి 30 ఏళ్ల జీవితం ఉందని, నా జీవితం అయిపోతోందన్నారు. మాట్లాడే మాట తీరు మార్చుకో లేకపోతే జనాలు నిన్ను ఒప్పుకోరన్నారు. పౌరుషాలు ఒకప్పుడు ఉండేటివని ఇప్పుడు కాదని, గతంలో తినడానికి అన్నం లేకపోయినా పౌరుషం కోసం బతికేవాళ్ళు అన్నారు. వెంకటరామిరెడ్డి మాట తీరు మార్చుకోకపోతే ప్రజలే తరిమికొడతారని జె.సి ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు.

## రైతులకు నూతన పాసుపుస్తకాలు పంపిణీ

**యల్లనూరు, జనవరి 8 ప్రభాతవార్త**



రైతుకు పట్టాదారుపాసుపుస్తకం అందచేస్తున్న తహాశీల్దార్ రాము

మండలంలోని కోడుమూర్తి గ్రామంలో గురువారం తహాశీల్దార్ రాము రైతులకు నూతన పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తి అయిన గ్రామాలకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తహాశీల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమానికి కట్టెలు సరఫరా



ట్రాక్టర్‌లోనికి కట్టెలు లోడ్ చేస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 8 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమానికి కట్టెల డిపో జూటూరు బషీర్ 2 ట్రాక్టర్ల కట్టెలు సరఫరా చేసినట్లు గురువారం ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఆశ్రమానికి కట్టెలు లేవని ఇబ్బంది పడుతుంటే బషీర్ తన వంతు చేయూతనందిస్తూ కట్టెలు సరఫరా చేయడం పట్ల ఆశ్రమ వృద్ధులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శ్రీత్యాగరాజస్వామి గ్రామోత్సవం



త్యాగరాజస్వామి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**యాడికి, జనవరి 8 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో గురువారం నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రామేశ్వరుడు ఆధ్వర్యంలో సంఘం కమ్యూనిటీ హాల్ ఆవరణలో శ్రీత్యాగరాజస్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా త్యాగరాజస్వామి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి భాజాభజంత్రీలతో మేళతాళాలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు రామసుబ్బయ్య, లక్ష్మినారాయణ, ఓబులేసు, మండల కన్వీనర్ సంజీవరాయుడు, నారాయణస్వామి, అశోకు, చందు పాల్గొన్నారు.

## ప్రతి సేవకుడు ఒక ఏలియావలె అభిషేకించబడిన సేవకుని గురువుగా ఉండాలి

అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు.

**అనంతపురం రూరల్, జనవరి 08 ప్రభాతవార్త**





అనారోగ్యంతో బాధపడుతున్న పాస్టర్కు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ప్రతి సేవకుడు ఏలియా వలె అభిషేకించబడిన సేవకుని గురువుగా కలిగి ఉండాలని జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డివారి నెహెమ్యా నాగరాజు తెలిపారు. డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 67వ సర్వసభ్య సమావేశము అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో గురువారం రాచానపల్లి పంచాయతీలో గల యేసు కృపా మందిరం లో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు అధ్యక్షతన ప్రార్థనతో ప్రారంభించారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్,ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్,పాస్టర్. జహంగీర్ జాషువా,పాస్టర్,లాబాన్,పాస్టర్ విజయ్ సింహ. గౌరవ సలహాదారులు బిషప్ వాసు అనిల్ కాంత్ ,పాస్టర్ గిడియోన్, పాస్టర్ ప్రకాష్ బాబు,సరళా చంద్రశేఖర్ పాల్గొన్నారు .అసోసియేషన్ సభ్యుడైన పాస్టర్ ప్రసాద్ లక్ష్మంపల్లి అనారోగ్యముతో అనంతపురం మార్క్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉన్నారు. వారి వైద్యము నిమిత్తము ఆర్థిక సహాయమురూ.16,200/అసోసియేషన్ కమిటీ చేతుల మీదుగా అందజేశారు. 2025 ప్రీ క్రిస్మస్ సందర్భమున వివిధ కారణాలవల్ల క్రిస్మస్ గిఫ్ట్ పొందని దైవ సేవకులకు జనవరి మాసంలో వారికి బహుకరించారు పాస్టర్ పాల్ హోసన్నా మందిరం ప్రార్థించగా బిషప్ వాసు అనిల్ కాంత్ గుత్తి ఆశీర్వాద ప్రార్థన జరిగించారు. తదనంతరం గౌరవ అతిధులను మూమెంటో శాలువాతో సత్కరించారు. ప్రేమ విందుతో కార్యక్రమము ముగించారు.

## భార్యపై హత్మాయత్నానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్



నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

**పెద్దవడుగూరు, జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని భీమునిపల్లి గ్రామంలో జక్కిరెడ్డి మాధవి అనే మహిళను కత్తితో పొడిచి హత్యాయత్యానికి పాల్పడిన భర్త జక్కిరెడ్డి ఈశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. భార్య జక్కిరెడ్డి మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితున్ని భీమునిపల్లి గ్రామంలోని అతని ఇంటి వద్ద అరెస్టు చేసి అతని వద్ద నుండి భార్యను పొడవడానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకొని అతన్ని రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కబడ్డీలో సత్తా చాటిన తాడిపత్రి క్రీడాకారిణులు

**తాడిపత్రిటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**



ప్రతిభ చూపిన క్రీడాకారిణులు

ఈ నెల 3,4,5,6 తేదీల్లో భీమవరం - వీరవాసంలో ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ వారు నిర్వహించిన సీనియర్ ఉమెన్ కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీల్లో తాడిపత్రి సాయిచైతన్య అకాడమీకి చెందిన క్రీడాకారిణులు గౌతమి, సుహాన, అర్షియ, నవ్య, అవనిక, లల్లీలు అనంతపురం జట్టు తృతీయ స్థానం కైవశం చేసుకోవడంలో ప్రధానపాత్ర పోషించారని కోచ్ లక్ష్మీనరసింహ తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం సెక్రటరీ లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ రాఘవేంద్రలు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారిణులను అభినందించారు.

## జెఎన్‌టియుఏలో పలు బదిలీలు

**అనంతపపురం సిటీ, జనవరి 8 ప్రభాతవార్త**

జెఎన్‌టియుఏలో పలు విభాగాల ప్రొఫెసర్లు అసోషియేషన్ ప్రొఫెసర్లను గురువారం బదిలీలు చేపట్టారు. జెఎన్‌టియుఏ విసి సుదర్శన్‌రావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ కృష్ణయ్య 19 మందిని బదిలీలు చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం అంతర్గత బదిలీలు చేపట్టారు.

## రహదారి భద్రతే జీవితానికి శ్రీరామ రక్ష

- ఆర్టిఓ శ్రీనివాసులు




విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న రవాణా శాఖ అధికారి వర ప్రసాద్

**కదిరి, జనవరి 8 ప్రభాతవార్త**

రహదారి భద్రతతే జీవితానికి శ్రీరామరక్ష అని కదిరి ఆర్టిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం కదిరి మున్సిపల్ పరిధిలోని పాలిటెక్నిక్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఓ శ్రీనివాసులు, రవాణా శాఖ అధికారి వర ప్రసాద్‌లు మాట్లాడుతూ.. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తగుజాగ్రత్తలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే తప్పుడు హెల్మెట్, కారు నడిపే సమయంలో సీట్‌బెల్టు తప్పకుండా ధరించాలని, అజాగ్రత్తతో వాహనాలు నడుపుతూ ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, దీంతో ఎన్నో కుటుంబాలు అనాథలుగా మిగిలిపోతున్నారని చెప్పారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలను అరికట్టవచ్చని, మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ.. వాహనాలు అతివేగంగా నడపడం ప్రమాద కరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రమ, విభాగాధిపతులు భాస్కర్, మహబూబ్ బాషాలు, అధ్యాపకులు, విద్యార్థులుల పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి




బాల్య వివాహాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ శ్రీనివాస్‌నాయుడు

**కదిరి, జనవరి 8 ప్రభాతవార్త**

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సమత సొసైటీ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ క ఓఆర్డినేటర్ పి.శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బాల్య వివాహాలను అరికట్టడంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ.. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, వాటి నివారణ మార్గాలు వివరించారు. అమ్మాయిలు 18 సంవత్సరాలలోపు అబ్బాయిలు 21 సంవత్సరాలలోపు వివాహాలు చేసుకోవడం నేరమన్నారు. అతి చిన్న వయస్సులో వివాహాలు చేసుకుంటే జరిగే నష్టాలను క్షుణ్ణంగా వివరించారు. వాటి వల్ల పడే శిక్షలను చట్టాలపై క్షుణ్ణంగా వివచించారు. అతి చిన్న వయస్సులో జీవితాలు నాశనం చేసుకోరాదని వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రమ, విభాగాధిపతులు భాస్కర్, మహబూబ్‌బాషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

## దిగువ చక్కవారి పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించండి

- జనసేన నాయకులు



డిఎంకు వినతిపత్రం అందజేస్తున్న జనసేన నాయకులు

**కదిరి, జనవరి 8 ప్రభాతవార్త**

కదిరి నియోజకవర్గంలోని తనకల్లు మండలం దిగువచెక్కవారిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులతో కలిసి కదిరి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ గురువారం స్థానిక ఆర్టిసి డిపో మేనేజర్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆదారపడి జీవనం సాగిస్తున్నారని, తమలపాకులు, కూరగాయలు పండిస్తున్నారని, వారు పండించే పంటలకు మార్కెట్‌లో అమ్ముకునేందుకు నిత్యం పట్టణానికిఇ రావాల్సి ఉంటుందని రైతులకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, డిఎం స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. మేనేజర్ స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు నానగరాజు, రామ్మోహన్, శ్రీనివాసులు, మణికంఠ, జనసేన పట్టణ అధ్యక్షులు చలపతి, రవికుమార్, చిన్నపరెడ్డి, అంజిబాబులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్ :2 వైద్యశాలను ప్రారంభించిన డాక్టర్ అల్లాపల్లి రజని.

డాక్టర్ రజని ఎంబి బిఎస్ శ్రీ లక్ష్మీనరసింహ క్లినిక్ ప్రారంభం

నల్లచెరువు జనవరి:8 ప్రభాత వార్త, ఉన్న ఊరు కన్నతల్లి రుణం తీర్చుకోవాలని డాక్టరేట్ పొంది ఉన్న ఊరిలో గ్రామ ప్రజలకు సేవనందించాలని దృఢ సంకల్పంతో నల్లచెరువు గ్రామం నకు మన ఊరు ఆడపడుచు ఎంబి,బిఎస్ డాక్టర్ అల్లాపల్లి రజని శ్రీ లక్ష్మీనరసింహ క్లినిక్ వైద్యశాలను గురువారం ప్రారంభించారు ప్రారంభోత్సవానికి గ్రామ ప్రజలు మండల నాయకులు అభినందలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాబు సాహెబ్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి పుట్టిన ఊరికి సేవ చేయాలని సంకల్పంతో పెద్ద మనసుతో మండల కేంద్రం లో ఇలాంటి వైద్యశాల ఉండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేద ప్రజలకు సేవ చేయాలా అని 50, రూపాయల రుసుముతో వైద్యం అందుబాటులో డాక్టర్ సేవలందించడం మేము గర్వ పడుతున్నామని డాక్టర్ వైద్యం మంచి గుణంతో వైద్యం అందించాలని మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## ఐటిఐలో నేడు ప్రజాదర్బార్

- పాల్గొనున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

**ఓబుళదేవరచెరువు, జనవరి 8, ప్రభాతవార్త**

స్థానిక వెంకటసాయి ఐటిఐలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అధ్వర్యంలో నేడు(శుక్రవారం) ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పిఆర్వో సంతోష్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఓడిసి, అమడగూరు, నల్లమాడ మండలాల ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, కనుక పై మూడు మండలాల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలకు తెలియచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పై మూడు మండల స్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని సంతోష్‌రెడ్డి తెలియచేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు కందికుంట వెంకటప్రసాద్

**గాండ్లపెంట జనవరి 8 ప్రభాతవార్త**

మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవానికి కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరవుతున్నట్లు అధికారులు తెలియజేశారు ఈ సందర్భంగా మండలంలో నిర్వహించే ప్రజాదర్బార్ను కూడా హాజరవుతారని మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ ప్రకటనలో పేర్కొన్నారు

## ఉద్యోగుల సంఘం కాలమాన పట్టికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



ఉద్యోగ సంఘం కాలమాన పట్టికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

**కదిరి, జనవరి 8 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం-2026 సంవత్సర కాలమాన పట్టికను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గురువారం ఆయన నివాసంలో ఉద్యోగ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలను ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, తాలూకా అధ్యక్షులు రాయాసం హరి ప్రసాద్, కార్యదర్శి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మా దళితుల భూములను కబ్జాదారులు ఆక్రమించారు కాపాడండి

- తహసిల్దార్ రెడ్డి శేఖర్ కు వినతిపత్రం



తహసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**తలుపుల,జనవరి08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని తూపల్లి హరిజనవాడ లో గతంలో ప్రభుత్వం దళితులకు భూములను కొనుగోలు చేసే ఒక్కొక్క కుటుంబానికి రెండున్నర సెంటు ప్రకారం పంపిణీ చేసిందని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు తెలిపారు.కానీ అక్రమార్కులు భూమిని ఆక్రమించుకొని ఆన్లైన్ చేసుకున్నారు. దళితులకు స్మశాన వాటిక లేనందువలన ఆ భూమిని స్మశాన వాటిక గా వాడుకుంటున్నామన్నారు. ప్రస్తుతం భూమి ఆక్రమించుకోవడం వలన స్మశానానికి పోవడానికి వీలు లేదన్నారు. సర్వే నంబర్ 14552 నందు గల మూడు ఎకరాల భూమిని ఉగ్రవార్లపల్లికి చెందిన ఒక వ్యక్తి ఆక్రమించుకొని అనువువిస్తున్నాడని తెలిపారు. మాకు పట్టా ఇచ్చిన ప్రభుత్వ భూమిని కబంధహస్తాల నుంచి కాపాడాలని తహసిల్దార్ కు తెలిపారు

## చీడ పీడల,తెగుళ్ల నివారణ పై రైతులకు అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

**తలుపుల, జనవరి 08, ప్రభాతవార్త**

జిల్లాలోనే మామిడి అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నటువంటి తలుపుల మండలంలో దనుక కంపెనీ మామిడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తలుపుల ధనుక కంపెనీ డీలర్ సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు మామిడి సస్య రక్షణ పై పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంపెనీ శాస్త్రవేత్త రుబీనా మాట్లాడుతూ తేనె మంచు పురుగు తృప్తికు వాటి నివారణకు డిసైడ్ అనే మందును లీటర్ నీటికే ఒక గ్రాము పిచికారి చేయాలన్నారు. పూత దశలో పురుగుల కోసం లెనోవా అనే మందును లీటరు నీటికి ఒక ఎం,ఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. తెగుళ్ల విషయానికొస్తే మచ్చ తెగులు,బూడిద,బూజు తెగులు వాటి నివారణకు జెనెట్ అనే మందును ఒక ఎం,ఎల్ చొప్పున పిచికారి చేయాలన్నారు. అధికంగా పూత రావడానికి మ్యాక్సీల్ అనే మందును లీటర్ నీటికే 2ఎమ్,ఎల్ చొప్పున పిచికారి చేస్తే పూతలు అధికంగా వస్తాయని తెలియజేశారు. వివిధ సమస్యలపై మామిడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు మోహన్, సురేంద్ర, మామిడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేమన జయంతికి స్థల పరిశీలన చేసిన శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్



రైతులకు అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

**గాండ్లపెంట జనవరి 8 ప్రభాతవార్త**

కటారిపల్లిలో జీవ సమాధి అయినటువంటి తత్వవేత్త ప్రజాకవి వేమన జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సందర్భంగా ఉత్సవాలను నిర్వహించడానికి కావలసిన స్థలం పరిశీలించిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఉత్సవాలు నిర్వహించడానికి అనువైన స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా వేమనలయ పీఠాధిపతి తుంగ నంద వేమారెడ్డి తో శాసనసభ్యులు కార్యచరణ గురించి చర్చించడం జరిగింది

## ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఎంఇఓలు

**యాడికి, జనవరి 8 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-4 ఆవరణంలోని భవిత కేంద్రంలో ప్రతి గురువారం మండల వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు నిర్వహించే ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు ఎం.కాశెప్ప, కె.సీతారామాంజనేయులు పర్యవేక్షించి తగిన చూచనలు చేశారు. ఫిజియోథెరపీ డాక్టర్ రాధను పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా ఉన్న విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు అందరూ గురువారం జరిగే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంఇఓలతో పాటు ఐఇఆర్‌పిలు రంగస్వామి రెడ్డి, నాగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ఎంఇఓలు →



# ఒరిజినల్ ఎఫ్‌డీ బాండ్లు, ఆధార్, పాన్ కార్డు ప్రతులు అందించండి

**- ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిక్విడేటర్ అరుణకుమారి**

**ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త**



డీసీవో, ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిక్విడేటర్ అరుణకుమారి

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు డిపాజిటర్లు తమ ఒరిజినల్ ఎఫ్‌డీ బాండ్లు, ఆధార్, పాన్ కార్డుల ప్రతులతోపాటు ఇతర బ్యాంకులోని తమ ఖాతా సంఖ్య, సదరు బ్యాంకు ఐఎఫ్‌సీ కోడ్ వివరాలను బ్యాంకులో సమర్పిస్తే డిపాజిట్ మొత్తాలను చెల్లించడం జరుగుతుందని బ్యాంకు లిక్విడేటర్, జిల్లా సహకార అధికారిణి అరుణకుమారి కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు పరిధిలో 4,811 మంది డిపాజిట్‌దారులు ఉండగా వారికి 5,92,58,828 రూపాయలు నగదు చెల్లించాల్సి ఉందన్నారు. తొలివిడతగా 1,110 మందికి 4.20కోట్ల రూపాయలను చెల్లించామన్నారు. మిగిలిన 3,711 మంది డిపాజిట్‌దారు లకు 1,72,27,983రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. వివరాలను సమర్పించిన డిపాజిటర్లకు వారి బ్యాంకు ఖాతాలో డబ్బును జమ చేస్తామన్నారు. ఇప్పటికీ 3,665 మంది డిపాజిటర్లు ఈకేవైసీ చేయించుకోలే దని దీని కారణంగానే డిపాజిట్ల చెల్లింపు ఆలస్యమవుతోందన్నారు. బ్యాంకు పరిధిలో 5 లక్షల రూపాయల కంటే ఎక్కువ డిపాజిట్ చేసిన 26 మంది ఉన్నారని వీరికి 5 లక్షల రూపాయల లోపుల ఉన్న డిపాజిట్లు చెల్లించిన తరువాత ప్రాధాన్యత ప్రాతిపదికన చెల్లింపులు జరుగుతాయని స్పష్టం చేశారు.

## చింత ఫలసాయం వేలం

**అగళి, జనవరి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఇనగలూరు పంచాయితీ పరిధిలో ఉన్న చింత చెట్ల ఫలసాయాన్ని శుక్రవారం 10 గంటలకు సచివాలయం వద్ద వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయితీ కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే వేలం దారులు రూ.5వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. వేలం పాట అయిన తర్వాత సదరు వేలం డబ్బులను చెల్లించాలని తెలిపారు. సర్పంచు మంజమ్మ అధ్యక్షతన 9వ తేది ఉదయం 11 గంటలకు డిప్యూటీ ఎంపిడిఓ పద్మ సమక్షంలో బహిరంగ వేలం వేయనున్నట్లు కార్యదర్శి తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు ఆధార్‌కార్డు జెరాక్స్ తీసుకుని రావాలన్నారు.

**12న అగళి పంచాయితీ చింత ఫలసాయం వేలం :**

మండల కేంద్రమైన అగళి పంచాయితీలో ఉన్న చింత ఫలసాయాన్ని 12వ తేది ఉదయం 11 గంటలకు సర్పంచు లక్ష్మమ్మ అధ్యక్షతన డిప్యూటీ ఎంపిడిఓ పద్మ సమక్షంలో సచివాలయం వద్ద బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నట్లు కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. ఈ అవకాశాన్ని వేలం పాట దారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.5వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.

## 11న జిల్లా హాకీజట్టు ఎంపిక పోటీలు

**ధర్మవరంటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**





బంధనాదం సూర్య ప్రకాష్

పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలక్రీడామైదానంలో ఈనెల 11న సత్యసాయిజిల్లా జూనియర్, సబ్ జూనియర్ బాలుర హాకీ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయిజిల్లా అసోషియేషన్ సెక్రటరీ బంధనాధం సూర్యప్రకాశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో పాల్గొనే జూనియర్ క్రీడాకారులు 01012007 తరువాత జన్మించి ఉండాలన్నారు. సబ్ జూనియర్ క్రీడాకారులు 01012010 తరువాత జన్మించి ఉండాలని, హాజరయ్యే క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ తీసుకురావాలన్నారు.

## అమరాపురంలో కన్నడ సినీ హాస్యనటులకు ఘనసన్మానం

**హేమావతి సిద్దేశ్వరస్వామి దేవాలయంలో విశేష పూజలు**

**అమరాపురం జనవరి 8 ప్రభాతవార్త**



సన్మానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్ర మైన అమరాపురంనకు కన్నడ సినీ హాస్యనటులు టెన్నిస్ కృష్ణ, డైరెక్టర్ లయ కోకిల గురువారం అమరాపురం మండలం జనసేన అధ్యక్షుడు నవీన్ కుమార్ స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ మరియు కుటుంబసభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి ఆతిథ్యం స్వీకరించారు. అనంతరం అమరాపురం బస్టాండ్ నందు జనసేన మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ సమక్షంలో ఆటో డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో కన్నడ హాస్యనటులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు విశేష పూజలను నటులు టెన్నిస్ కృష్ణ,లయకోకిలలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను అర్చకులువివరించారు. మానవ కృతిలో శివుడు సిద్దేశ్వరుని రూపంలో దర్శనం ఇవ్వడం అపురూపమైన దృశ్యం అని కొనియాడారు. అనంతరం కొత్తగా నిర్మిస్తున్న త్రిబుల్ నైన్ మూవీ విజయవంతంగా పూర్తి కావాలని ఈ సందర్బంగా ప్రత్యేకపూజా కార్యక్రమం నిర్వహించినట్లు హాస్య సినీనటులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు నవీన్ కుమార్, హేమావతి మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, ఆటో చలపతి,ఆటో గిరీష్, నిద్రగట్టవన్నూర్, అప్పలపల్లి బాబా, చరణ్ ,శ్రీనివాస్, సుభాని,ఆవేజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ రాజశేఖర్‌ని కలిసిన తెలుగుదేశం నాయకులు

**ధర్మవరం రూరల్ జనవరి 8 ప్రభాతవార్త**



ఎస్సై కి పుష్పగుచ్చం అందిస్తున్న తెదెప నాయకులు

ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్ ను ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ధర్మవరం తెలుగుదేశం నాయకుల సమక్షంలో ఎస్సై కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలుగుదేశం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్లూరు స్కూలు విండో అధ్యక్షులు మేకల రామాంజనేయులు, సత్య సాయి జిల్లా మీడియా ప్రతినిధి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి భీమనేని విజయ సారథి, అమర, విజయ్ చౌదరి, రామాంజనేయులు, రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరభద్ర ఆలయంలో హుండీ లెక్కింపు

**లేపాక్షి, జనవరి 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన లేపాక్షి శ్రీవీరభద్ర స్వామి దేవాలయం హుండీ లెక్కింపు శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్ తెలిపారు. హుండీ లెక్కింపుకు గ్రామ పెద్దలు హాజరుకావాలని సూచించారు. ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించండి

**మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు**

**బత్తలపల్లి, జనవరి 8 ప్రభాతవార్త**



బిజెపి నాయకులతో కలిసి తహసిల్దారుతో చర్చిస్తున్న హరీష్ బాబు

ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే రైతులు వివిధ సమస్యల పరిష్కారానికి వచ్చే బాధితులకు న్యాయబద్ధంగా సమస్యలు పరిష్కరించాలని సమస్యలు సృష్టించవద్దని తహసిల్దార్ స్వర్ణలతకు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సూచించారు. గురువారం మండల బిజెపి నాయకులతో కలిసి తహసిల్దార్, ఎంపీడీవో,హరీష్ బాబు సందర్శించారు. రెవెన్యూ కార్యాలయంలో పలువురు అధికారులపై ఫిర్యాదులు అందుతున్నాయని రైతుల భూముల విషయం,రస్తాల విషయం,భూ కొలతలు తదితర వాటిపై తమ కార్యాలయానికి ఫిర్యాదు అందుతున్నాయని అధికారులు సమన్వయంతో ఆయా గ్రామాలకు వెళ్లి సమస్యను పరిష్కరించేలా చూడాలని సమస్యలు సృష్టించవద్దని హితవు పలికారు.ఈ సందర్భంగా బిజెపి నేత మాజీ సింగల్ విండో అధ్యక్షులు కేశనపల్లి వెంకటచౌదరి తమ గ్రామ చెరువు నుండి తమ పంచాయతీలోని ప్రజలు ఎవరైనా మట్టి తీసుకువెళ్లేలా చూడాలని వ్యాపారస్తులు ఇతరత్రా వాటికి పంచాయతీకి సంబంధం లేని వారు మట్టి తీసుకు వెళ్తున్నారని వాటిని కట్టడి చేయకపోతే ఆందోళనలు చేపడతామని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య మండల కేంద్రమైన బత్తలపల్లిలో స్మశానవాటిక స్థలంగురించి హరీష్‌బాబు దృష్టికి తీసుకురావడంతో తహసీల్దార్‌తో చర్చించి గుర్తించిన ప్రభుత్వ భూమి వివరాలను ఉన్నతాధికారులకు పంపాలని అటుతర్వాత అధికారులు,మంత్రి సత్యకుమార్ యాదవ్‌దృష్టికి తీసుకువెళ్లి స్మశానవాటికకు స్థలంకేటాయించేలా చూస్తానన్నారు. ఆయన వెంట బిజెపి సీనియర్ నాయకులు ఆకులేటి వీరనారప్ప, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కేశనపల్లి వెంకటచౌదరి,నల్ల బోయినపల్లి వెంకటేశ్వర రెడ్డి,బోయపాటి చంద్రశేఖర్,ధర్మవరం అసెంబ్లీ మాజీ ఇంచార్జ్ కావేటి మల్లికార్జున, ధరూరు ఓబులనాయుడు,డి.చెర్లోపల్లి నారాయణ స్వామి,బొంతల ఉజ్జినప్ప,వడ్డే తిరుపతయ్య,అమర్నాథ్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, జలాలపురం గుర్రప్ప, ముసుగు రామచంద్ర, వడ్డే కాటమయ్య,చల్లా రమేష్,వెంకటగారిపల్లి రమణయ్య,చల్లా రాము,రామలింగం, శ్రీరాములు, వడ్డే గంగయ్య,వడ్డే అశోక్ తదితరులు ఉన్నారు.

## జలం జీవకోటికి ప్రాణాధారం

**వజ్రకరూరు జనవరి 8 ప్రభాతవార్త**



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్

జలం జీవకోటికి ప్రాణాధార మని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్ అన్నారు. గురువారం మండలం లోని గంజికుంట గ్రామంలో గ్రామీణ నీటిపారుదల ,పారిశుద్ధ్యశాఖ ఆధ్వ ర్యంలో జల అర్పన్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జీవకోటి జీవించడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికీకరణకు అన్నింటికీ ఆధారం నీరు అని అన్నారు. జలజీవన్ మిషన్ పథకం 2024 ముగిసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2028 వరకు పథకాన్ని పొడిగించిందన్నారు ఈ పథకంలో భాగంగా హర్‌ఘర్ జల్‌గ్రామాలను తీర్చిదిద్ది గ్రామాలలో నీటిఎద్దడి లేకుండా చేయడం ప్రధానఉద్దేశం అన్నారు. నీటి ట్యాంకులు, నూతన పైపులైన్లు, ఇంటింటికి కొళాయి కలెక్షన్లు, నూతన బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటికి కొళాయిలు అందించడం జరుగుతుందన్నారు ఫ్లోరైడ్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తున్నమన్నారు జిల్లాలో హారిక గ్రామాలుగా 77 గ్రామాలను గుర్తించి 37 గ్రామాల్లో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పిఎబిఆర్, మిడ్ పెన్నార్, చిత్రావతి రిజర్వాయర్ వంటి జలాశయాల ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గలలో ఉన్న గ్రామాలకు నీటిని అందించి నీటిలో నివారించే ప్రయత్నాలు జరుగుతున్నా యన్నారు. జలజీవన్ మిషన్ పథకంకు సంబంధించి విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం గ్రామంలో కలియతిరిగి నూతనబోర్లకు పూజలు నిర్వహించారు. నీటి ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జయేంద్ర రెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ డీఈ నస్రుమ్, ఏఈ మంజునాథ, ఎంపీడీవో శివాజిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో గౌస్, ఎంఈఓ తిమ్మప్ప, గ్రామ కార్యదర్శి లలిత, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ టిఏ పెనుకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాకే రాజేంద్రప్రసాద్ ఎంపిక

**పెనుకొండ జనవరి 8 (ప్రభాతవార్త)**



మండల ఏపీఎస్ టిఏ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే రాజేంద్రప్రసాద్

పెనుకొండ మండలం మోటువారిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సాకే రాజేంద్రప్రసాద్ ను స్కూల్ టీచర్స్ అసోసియేషన్ (ఏపీఎస్ టిఏ) పెనుకొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నరేష్ కుమార్ తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి స్కూల్ టీచర్స్ అసోసియేషన్ నిరంతరం చేస్తున్న కృషికి ఆకర్షితులై ఆయన సంఘంలో చేరారు. సంఘ బలోపేతానికి సమర్థంగా కృషి చేస్తారన్న విశ్వాసంతో కార్యవర్గం లోకి ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా రాజేంద్రప్ర సాద్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేయడంతో పాటు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటంలో పాల్గొంటానని నా మీద నమ్మకం వుంచి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎంపిక చేసినందుకు జిల్లా నాయకులు మారుతి ప్రసాద్, జయకృష్ణ,సి.నరేష్ కుమార్, మక్కిశెట్టి కుమార్ తదితరులకు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని తెలిపారు.

## రొళ్లలో చిరుత దాడిలో ఆవు మృతి

**రొళ్ల జనవరి 8 ప్రభాత వార్త:**





ఆవు కళేబరాన్ని పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారి సంజీవ రాయుడు

మండలంలోని వట్టే బెట్ట సమీపంలోని కొండ ప్రాంతంలో చిరుత సంచారం స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. వట్టే బెట్ట గ్రామం రైతు ప్రకాష్ చెందిన ఆవుపై చిరుతదాడి చేయడంతో ఆవు మృతి చెందింది. దీంతో రైతుకు రూ.15 వేల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఈ సమాచారాన్ని రైతు ప్రకాష్ అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలాన్నికి ఫారెస్ట్ అధికారి సంజీవ రాయుడు చేరుకొని పరిశీలించారు.అనంతరం ఆవు కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించి దహనం చేశారు. చిరుత దాడులతో పశువుల కాపరులు, గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చిరుతను బంధించాలని కోరుతున్నారు.

# సత్యసాయి బాబా స్ఫూర్తితో మానవసేవయే మాధవసేవ

**సాయి భక్తురాలు నోట్ బుక్స్ పెన్సిల్లు తదితర వస్తువులు వితరణ**

**కొత్తచెరువు జనవరి 8 ప్రభాతవార్త**



విద్యార్థులకు నోటు బుక్స్ , పెన్నులు తదితర వస్తువులను పంపిణీ చేస్తున్న దృశ్యం

శ్రీ భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో స్వామి వారు నేర్పిన మానవ సేవయే మాధవసేవ మార్గంలో స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల వస్తువులను పంపిణీ చేయడం జరిగిందని కొర్రపాడు భరణి తెలిపారు ఇటీవల జరిగిన శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జరగాయి శ్రీ భగవాన్ సత్య సాయి బాబా చూపిన సేవా మార్గంలో లండన్ కి చెందిన పుష్ప ఫార్మర్, చోటు భాయ్, భారతిబీన్,ఊర్మిళ, నలిన్, తదితరులు కలిసి గురువారం కొత్తచెరువు మండలం కేసాపురం, నారేపల్లి, మైలేపల్లి గ్రామాలలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగనవాడి కేంద్రాలలో చదువుతున్న 150 మంది పిల్లలకు తమకు అవసరమయ్యే నోట్ బుక్స్, పెన్నులు పెన్సిల్లు తినుబండారాలు బిస్కెట్లు చాక్లెట్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు విద్యార్థిని విద్యార్థులు పిల్లలు తల్లిదండ్రులు సాయి భక్తురాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు సాయి భక్తులు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను పాఠశాల ఉపాధ్యాయులు గ్రామప్రజలు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో కొర్రపాడు లక్ష్మీనారాయణ భవాని లక్ష్మీ ప్రసన్న యగ్నేష్ పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చెన్నేకొత్తపల్లి, జనవరి 8 ప్రభాతవార్త**

చెన్నేకొత్తపల్లి తాలూకా ఎపిజిఇఎ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను గురువారం జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తాలూకా అధ్యక్షుడు శ్రీనివాసులు సమక్షంలో చెన్నేకొత్తపల్లి మండల తహశీల్దార్ సురేష్ కుమార్ చేతులు మీదగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నేకొత్తపల్లి తాలూకా కార్యదర్శి శ్యామలమ్మ, వైస్ ప్రెసిడెంట్ అనిత, జాయింట్ సెక్రటరీలు మహేష్, శ్రీలక్ష్మి, పార్వతి, రాధిక, వెంకటలక్ష్మి, జగదీష్ అసోసియేట్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన జయరామిరెడ్డి

**గుంతకల్లు, జనవరి 8 ప్రభాతవార్త**



మాజీ సిఎం వైఎస్ జగన్‌తో జయరామిరెడ్డి

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసంలో ఆ పార్టీ నియోజకవర్గ మాజీ సోషల్ మీడియా కన్వీనర్ పాటిల్ జయరామిరెడ్డి బుధవారం రాత్రి కలిసినట్లు గురువారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర కార్యాలయం నుండి పిలుపు రావడంతో వైఎస్ జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గం పరిస్థితిపై వైఎస్ జగన్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు.

## చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

**గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త**



జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

నేటి సమాజంలో విద్యార్థులు ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి సూచించారు. గేట్స్ ఇంజనీరింగ్ కాళాశాలలో గురువారం నేషనల్ యూత్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ ఎంపవర్మెంట్, లీగల్ లిటరసీ పట్ల అవగాహన కల్పించారు. ఐపిసి, సిఆర్‌పిసి, మానవ హక్కులు, తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నమ్రత, ఏఓ ఇంతియాజ్‌బాషా, న్యాయవాది గంగాధర్‌కుమార్, టైపిస్ట్ సాదిక్, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.32 లక్షలతో రెడ్డిచెరువుపల్లిలో పంచాయతీ బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ

**- టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సర్పంచు వినోద్ చేతుల మీదుగా పనులు ప్రారంభం**

**గోరంట్ల, జనవరి 8 ప్రభాతవార్త**



భూమి పూజ కార్యక్రమాల్లో మండల కన్వీనర్

గ్రామస్థాయిలో ప్రజలకు సౌకర్యవంతమైన సేవలందించేందుకు ప్రభుత్వం నూతన భవనాలను నిర్మించేందుకై నిధులు మంజూరు చేస్తున్నారని ఇందులో భాగంగానే మండలంలోని రెడ్డిచెరువుపల్లి పంచాయతీ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం 32 లక్షలతో నూతన భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించినట్లు మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి ఎస్.సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండల ఎంపిడిఓ కమలాబాయి, గోరంట్ల మండల టిడిపి కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో రెడ్డిచెరువుపల్లి గ్రామపంచాయతీ బిల్డింగ్‌కు 32 లక్షలతో భూమిపూజా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హస్త కళల డైరెక్టర్ సోమశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి నరేష్‌కుమార్, పాలసముద్రం సింగిల్ విండో అధ్యక్షులు బెల్లాలచెరువు చంద్ర, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తియాదవ్, రెడ్డిచెరువుపల్లి సర్పంచు వినోద్‌కుమార్, వడిగేపల్లి సర్పంచు నరసింహామూర్తి, బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, కురబ మల్లికార్జున, బీజేపీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, ప్రతాప్‌నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ రోహిత్, మాజీ ఎంపిటిసి రామాంజినేయులు, ఫీల్డ్‌అసిస్టెంట్, ఎం.వెంకటేష్. ఆర్.సి.పల్లి కె.గంగిరెడ్డి. బి.మదన్‌మోహన్. జి.నాగభూషణ్, పి.యోగేశ్వర్, కె. ఈరప్ప, జి.చలపతి, కె.చంద్రప్ప, చలపతి, చౌడప్ప, రామచంద్ర, వెంకటరాముడు, రామాంజి, ఈశ్వరప్ప, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సేవల్లో పారదర్శకత, సమయపాలన తప్పనిసరి

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్**

**బుక్కపట్నం, జనవరి 8, ప్రభాతవార్త**

ప్రజలకు అందిస్తున్న సేవల్లో పారదర్శకత, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. బుక్కపట్నం మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని గురువారం కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, దస్త్రాల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, రిజిస్ట్రేషన్ సమయంలో ఎదురవుతున్న సమస్యలు, ఆలస్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దస్త్రాల పరిశీలనలో లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిబంధనల ప్రకారం పనులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు అనవసరంగా కార్యాల చుట్టూ తిరగకుండా, నిర్ణీత కాలపరిమితిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకత పాటించాలని, మధ్యవర్తుల జోక్యం లేకుండా ప్రజలకు నేరుగా సేవలు అందించాలని కూడా కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల సక్రమ భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై ప్రజలకు నమ్మకం పెరిగేలా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు జన్మిస్తూ ఏ శిశువు మరణించకూడదు

**- జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం**



మాతా శిశు మరణాలపై సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) జనవరి 8 ప్రభాతవార్త:**

జన్మనిస్తూ ఏతల్లి మరణించకూడదు.. జన్మిస్తూ ఏశిశువు మరణించకూడదు" అనే లక్ష్యంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత బాధ్యతతో పనిచేయాలని శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం అన్నారు.గురువారం పుట్టపర్తిలోని జిల్లా కార్యాలయంలో డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం అధ్యక్షతన, డిసెంబర్ 2025లో జిల్లాలో సంభవించిన మాతృ-శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన ఒక మాతృ మరణం , ఏడు శిశు మరణాలపై సమగ్రంగా చర్చించారు.సమీక్షలో భాగంగా, గర్భం దాల్చిన దశ నుండి ప్రసవం వరకు లేదా ప్రసవానంతరం తల్లి, శిశు మరణాలకు గల కారణాలను సంబంధిత వైద్యాధికారులు వివరించారు. ముందస్తుగా తీసుకున్న చర్యల ద్వారా ఈ మరణాలను ఎలా నివారించవచ్చో కమిటీ సూచనలు చేసింది.భవిష్యత్తులో జిల్లాలో ఒక్క మాతృ మరణం కూడా సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అలాగే శిశు మరణాలపై సమీక్ష సందర్భంగా, చిన్నపిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూగర్భిణులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆరోగ్య విద్య అందించాలని, ప్రసవానంతరం తల్లి బిడ్డకు పాలిచ్చే విధానం, పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఐరన్ సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలను విరివిగా తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా, ప్రతి ఆరోగ్య కార్యకర్త, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గృహ సందర్శనలు నిర్వహించి, ప్రతి గర్భిణికి మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలపై అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు చేయించాలని ఆదేశించారు.సమస్యాత్మక గర్భిణుల విషయంలో పర్యవేక్షకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రసవం అంచనా తేదీకి పది రోజుల ముందు నుంచే గర్భిణి మరియు వారి కుటుంబ సభ్యులకు గర్భధారణ సమయంలో, కాన్పు సమయంలో తలెత్తే సమస్యలను వివరించాలని, సురక్షిత ప్రసవం జరిగే వరకు మహిళా పర్యవేక్షకులు తప్పనిసరిగా తోడుండాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం మాట్లాడుతూ"జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు - జన్మిస్తూ ఏ శిశువు మరణించకూడదు" అనే నినాదాన్ని ప్రతి సిబ్బంది ఆచరణలో పెట్టి, తమ తమ స్థాయిలో నిబద్ధతతో సేవలు అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఎంఓ డాక్టర్ నాగేంద్ర నాయక్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ కె. సురేష్ బాబు, జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారులు డాక్టర్ మంజువాణి, డాక్టర్ సునీల్ కుమార్, డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ముబసిర బేగం, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సులోచన, అలాగే స్త్రీ-శిశు సంక్షేమ శాఖ సిడిపివోలు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొన్న గుర్తుతెలియని వాహనం

**- ఆటో డ్రైవర్ మృతి**

**చిలమత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త**



మృతి చెందిన రమేష్

చిలమత్తూరు మండలం మరువకొత్తపల్లి సమీపంలోని 544వ జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బోయ రమేష్ (30) మృతి చెందగా ఆయన భార్యకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. మండలంలోని పాతచామలపల్లికి చెందిన బోయ రమేష్ ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. భార్యాభర్తలు పాప ముగ్గురు ఆటోలో వెళుతుండగా మరువకొత్తపల్లి సమీపంలోకి రాగానే గుర్తుతెలియని వాహనం ఆటోను ఢీ కొంది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ బోయ రమేష్ అక్కడికక్కడే మృతి చెందగా ఆయన భార్యకు గాయాలయ్యాయి. ఈ సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రక్త పరీక్షలు

**పెనుకొండ జనవరి 8 (ప్రభాతవార్త)**

పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. హిమోగ్లోబిన్ పరీక్ష కళాశాలలోని అందరి విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది విద్యార్థిని విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ బషీర్ అహ్మద్, అధ్యాపకులు చాంద్ భాషా, రంగనాథరెడ్డి రామచంద్రయ్య, ఉమా శంకర్ ఆర్ఆర్ సి జయప్రకాష్, ఎన్ఎస్ఎస్ పి ఓ శ్రీలేఖ,శివన్న, తదితరులు పాల్గొన్నారు.

## చిలమత్తూరు మండల యువత అధ్యక్షునిగా నీరగంటి రాజశేఖర్

**చిలమత్తూరు, జనవరి 8 ప్రభాతవార్త**



నీరగంటి రాజశేఖర్

వాల్మీకి సంఘం చిలమత్తూరు మండల యువత అధ్యక్షునిగా నీరగంటి రాజశేఖర్‌ను ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, వాల్మీకుల ఎస్‌టి పునరుద్దరణ, విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తానన్నారు. తనను ఎంపిక చేయడం పట్ల ఆయన వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

09ATP27_09ATP27.qxd 08-01-2026 PM 11:52 Page 1



## ఘనంగా బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ ద్వితీయ వార్షికోత్సవం

### -పూలమావేసి నివాళులు, కేక్ కట్‌చేసి మిఠాయిల పంపిణీ చేసిన ఎంఆర్‌పీఎస్

**ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త**



బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

ఉరవకొండ పట్టణంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధుడు, దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ ద్వితీయ వార్షికోత్సవం ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత ఎం.రాజు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు కౌకుంట్ల రవి ఆధ్వర్యంలో ఘనంగా జరుగగా వజ్రకరూరు ఎంఈవో సి.ఎర్రిస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక క్లాక్ టవర్ కూడలిలోగల బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఆర్‌పీఎస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి అక్కడే కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయవేత్తని ఆయన బీహార్లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి 40 సంవత్సరాలపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించి ఉప ప్రధానిగా దేశానికి సేవలందించారన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వి శ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎర్రిస్వామి, ఎంఆర్‌పీఎస్ తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, వార్డు సభ్యుడు ఎం.రామాంజినేయులు, నాయకులు ప్యాపిలి తిప్పయ్య, యం.గంగాధర్, యం.ఓబులేసు, వెలిగొండ ఓబయ్య, పెయింటర్ మారెన్న, టైలర్ రమేష్, సుధాకర్, ఉండబండ రాజా, చాకలి గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## 10న ఆమిద్యాలలో ఉచిత గుండె వైద్య శిబిరం

### -అజయ్ మిత్ర బృందం సహకారంతో నిర్వహణ

**ఉరవకొండ, జనవరి 8 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని ఉట్లమాను వద్ద ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 2 గంటల వరకు అజయ్ మిత్ర బృందం సహకారంతో ఉచిత గుండె వైద్య శిబిరం జరుగనుంది. అనంతపురంకు చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి సౌజన్యంతో జరుగుతున్న గుండె వైద్య శిబిరంలో ఉచితంగా జి.ఆర్.బి.యస్, బీపీ, ఇసీజీ, 2డి ఎకో పరీక్షలు చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. గుండె నొప్పి, ఛాతీ నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగటం, ఛాతిలో బరువుగా ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్ళు వాపురావడం, చమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాదిహామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

**అగళి, జనవరి 8 ప్రభాతవార్త**



ఉపాధిహామీ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

మండల పరిధిలోని అగళి పంచాయితీలో జరుగుతున్న విభిరాం జి ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ గంగాధర్, ఏపిఓ మంజునాథ్ గురు వారం ఆకస్మికంగా తనిఖీ చేసి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం వలసలను ఆపి కూలీలకు పనులను కల్పించాలన్న ఉద్దేశ్యంతో ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ ఈ సందర్భంగా తెలిపారు.

## పావగడలో జెడిఎస్ యువ నాయకుడు శాంతి మెడికల్ దేవరాజ్ జన్మదిన వేడుకలు



జె డి యస్ నాయకుని జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**పావగడ, జనవరి 8 ప్రభాతవార్త**

పావగడ తాలూకా జెడిఎస్ యువ నాయ కుడు సమాజసే వకుడైన శాంతి మెడికల్ దేవరాజ్ 50వ జన్మదిన వేడుక లను ఆ పార్టీ నాయ కులు, అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు స్థానిక పిడబ్ల్యుడి గెస్ట్ హౌస్ లో కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు పుట్టినరోజు సందర్భంగా దేవరాజ్ బ్యాడనూర్ లోని అంగన్వాడి కేంద్రానికి బీరువా ,గోడ గడియారం, ఫర్నిచర్ ను, పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జె డి యస్ తాలూకా అధ్యక్షుడు ఎన్ఏ ఈరన్న, గౌరవాధ్యక్షుడు రాజశేఖర్, గోవిందరాజు, యువ నాయకుడు నల్లాని సురేంద్ర, గుట్టహళ్లి మణి, ఆప్ బండ గోపాల్, గంగాధర నాయుడు, గంగాధర్, మనుమహేష్,కావలగెరె రామాంజనేయులు తదితరులు ఉన్నారు

## లక్ష్మీనరసింహ క్లినిక్ ప్రారంభం



వైద్యశాలను ప్రారంభించిన డాక్టర్ అల్లాపల్లి రజని.

**నల్లచెరువు జనవరి:8 ప్రభాత వార్త,**

ఉన్న ఊరు కన్నతల్లి రుణం తీర్చుకోవాలని డాక్టరేట్ పొంది ఉన్న ఊరిలో గ్రామ ప్రజలకు సేవనందించాలని దృఢ సంకల్పంతో నల్లచెరువు గ్రామం నకు మన ఊరు ఆడపడుచు ఎంబి,బిఎస్ డాక్టర్ అల్లాపల్లి రజని శ్రీ లక్ష్మీనరసింహ క్లినిక్ వైద్యశాలను గురువారం ప్రారంభించారు ప్రారంభోత్సవానికి గ్రామ ప్రజలు మండల నాయకులు అభినందలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాబు సాహెబ్ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టి పుట్టిన ఊరికి సేవ చేయాలని సంకల్పంతో పెద్ద మనసుతో మండల కేంద్రం లో ఇలాంటి వైద్యశాల ఉండడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేద ప్రజలకు సేవ చేయాలా అని 50, రూపాయల రుసుముతో వైద్యం అందుబాటులో డాక్టర్ సేవలందించడం మేము గర్వ పడుతున్నామని డాక్టర్ వైద్యం మంచి గుణంతో వైద్యం అందించాలని మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.

## పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేస్తా ఎమ్మెల్యే కాలవకు రుణపడి ఉంటా

### టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న

**గుమ్మఘట్ట జనవరి 8 ప్రభాతవార్త**



ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో శిక్షణ కార్యక్రమంలో మండల కన్వీనర్ కాలువ సన్నన్న

మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నూతనంగా నియమితులైన మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పాల్గొని మండల అధ్యక్షులు కు పార్టీ విధివిధానాలు మార్గనిర్దేశం చేశారు. రాయదుర్గం నియోజకవర్గం నుంచి గుమ్మఘట్ట మండలం టిడిపి మండల కన్వీనర్ కాలువ సన్నన్న హాజరైనారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ కాలువ సన్నన్న మాట్లాడుతూ.... గుమ్మఘట్ట మండలం నుండి తెలుగుదేశం పార్టీ గుర్తించి తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ గా పార్టీ ప్రధాన కార్యాలయంలో శిక్షణ తరగతి వరకు నన్ను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ఇంతటి చక్కటి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మండల అధ్యక్షులు గా నాకు మద్దతు నిలిచిన మన యువనేత కాలవ భరత్ మరియు గుమ్మఘట్ట మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు టీడీపీ మండల అధ్యక్షుల స్థాయి లో పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తూ పార్టీ కార్యక్రమలను ముందుకు కొనసాగుతానని భరోసా కల్పించారు

## వేగం కన్నా ప్రాణం విలువైనది

**వజ్రకరూరు జనవరి 8 ప్రభాతవార్త**



కరపత్రాలు పంపిణీ చేస్తున్న పోలీస్ అధికారులు

వేగం కన్నా ప్రాణం విలువైనదని ఎస్ఐ నాగ స్వామి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ బాబు అన్నారు. గురువారం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను వజ్రకరూరు పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన డ్రైవర్లకు, బైక్ రైడర్లకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న చిన్న పొరపాట్లకు ప్రాణాలను పోగొట్టుకోవాల్సి వస్తుందని వాహనం నడిపేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రమాదానికి గురైతే బాధితుడితో పాటు అతని కుటుంబం ఆర్థికంగా సామాజికంగా తీవ్రంగా నష్టపోతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు కుటుంబాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగ స్వామి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న 130వ, బూత్ కన్వీనర్ అల్తాఫ్

**కనేకల్లు జనవరి 08 ప్రభాతవార్త**



ఉత్తమ అవార్డు అందుకు న్నఅల్తాఫ్

కనేకల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాయదుర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్రీనివాసులు చేతుల మీదుగా కనేకల్ లోని 130 వ బూత్ కన్వీనర్ అల్తాఫ్ రాయదుర్గంలో ఉత్తమ అవార్డును అందుకున్నారు,తెలుగుదేశం పార్టీ సుపరి పరిపాలన తొలిగడుగు. కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి తీసుకెళ్లి 100శాతం విజయవంతం చేసినందకు ఉత్తమ అవార్డును ఎమ్మెల్యే చేతులమీదుగా అందుకున్నారు. ఈ అవార్డు తనకు లభించినందుకు తనకు చాలా సంతోషంగా ఉందని దీనికి కారణమైన ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు మరియు కనేకల్ పట్టణ తెలుగుదేశం నాయకులకు కార్యకర్తలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటానని అల్తాఫ్ తెలిపారు.

## కందుల కొనుగోలు ప్రారంభం

**వజ్రకరూరు, జనవరి 8 ప్రభాతవార్త**



కందుల కొనుగోలును ప్రారంభిస్తున్న అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు

ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసుల ప్రత్యేక చొరవతో గురువారం మండల కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ నాఫెడ్ ఆధ్వర్యంలో కందులు కొనుగోలు చేస్తున్నట్లు ఏ డి ఏ సత్యనారాయణ తెలిపారు. ముందుగా పూజలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. మెగా డ్రిప్ ఇరిగేషన్ పథకానికి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తిరిగి జీవం పోసారన్నారు. కంది రైతులకు గిట్టుబాటు ధరను క్వింటాలుకు 8000 రూపాయలను కల్పించి కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. మండల కేంద్రాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు రవాణా ఖర్చులు, దళారుల బాధలు తగ్గించి ప్రభుత్వమే కొనుగోలు చేసి, నేరుగా రైతుల ఖాతాలలోకి నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్, ఏ ఈ ఓ భరత్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు గోనుగుంట్ల నాగేంద్ర (ప్యాపిలి నాగేంద్ర), డాక్టర్ నాగభూషణం చౌదరి, మోహన్ రావు, జనసేన మండల అధ్యక్షుడు అచ్చనాల కేశవ్, మాజీ సర్పంచ్ ఎర్రి స్వామి, మాజీ ఎంపిటిసి నాగన్న, వడ్డే శ్రీరాములు, తిమ్మప్ప, ఈశ్వరయ్య, పెద్దన్న, లాలు నాయక్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గుత్తి ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు

**గుత్తి, జనవరి 8 ప్రభాతవార్త**



జిల్లా కార్యదర్శిని ఆహ్వానిస్తున్న దృశ్యం

గుత్తి రైల్వే ఇనిస్టిట్యూట్ క్రీడామైదానంలో శుక్రవారం నుండి గుత్తి ప్రీమియర్ లీగ్ సీజన్-5 క్రికెట్ క్రీడా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈసందర్భంగా నిర్వాహకులు శ్రీనివాస బాబు, కోచ్‌లు మహేశ్వర్, రాఘవేంద్రలు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి యుగంధర్‌రెడ్డిని ఆహ్వానించారు. 9 నుండి 11 వరకు ఈ టోర్నీ జరగనుంది.

## రాయలసీమ రైతులను మోసం చేసింది జగన్ రెడ్డే

### ఐదేళ్లు కేవలం టెండర్లు అంటూ కాలం గడిపారు

### చంద్రబాబు నాయుడు 12వేల కోట్లు కేటాయించి పనులు పూర్తి కృషి

### గడిచిన ఐదేళ్లు బీటీపీ కాలువలో గంపెడు మట్టి తీయ లేదు

**కళ్యాణదుర్గం జనవరి 8 ప్రభాతవార్త**

రాయలసీమ ప్రాంత సాగునీటి వనరులను రైతులకు అందకుండా చేసింది గత వైసిపి పాలనలోని జగన్ రెడ్డేనని ఎమ్మెల్యే సురేంద్రబాబు విమర్శించారు. గురువారం ప్రజా వేదికలు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్న రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల శ్రద్ధ వహించి కృషి చేస్తున్నారని అన్నారు. కళ్యాణదుర్గం భైరవాణి తిప్ప ప్రాజెక్టు కుందుపి బ్రాంచ్ కెనాల్ ద్వారా కళ్యాణ్ దుర్గం 114 చెరువులకు సాగునీరు అందించే పనులు వేగంగా సాగుతు న్నాయని, ప్రాజెక్టు పనులను పూర్తిచేసే బాధ్యత చంద్రబాబు నాయుడు తీసుకున్నట్లు ప్రకటించడం ప్రశంసనీయ మని అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో 114 చెరువులకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు ఎల్లప్పుడు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయనిది అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి అందరూ బాబుకే దక్కుతుందన్నారు.

## ప్రజల్లో సంతృప్త స్థాయి, సానుకూల అవగాహన పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్



వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ , జె సి

**పుట్టపర్తి (కల్చరల్), జనవరి 08, ప్రభాతవార్త**

ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్త స్థాయి, సానుకూల అవగాహనను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం ఏపీ సచివాలయం లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి... ప్రజా సానుకూల అవగాహన, డాక్యుమెంట్స్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, ఎంఎస్ఎంఇల స్థాపన, 2025 భాగస్వామ్య శిఖరాగ్ర సమావేశం ఎంఒయులు, కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమయంలో సీఎం ఆదేశాల ప్రకారం డిఐఈపిసి సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక కలెక్టరేట్లోని వీసీ హాల్ నుంచి.. జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్ వీసీలో పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పింఛన్ల పంపిణీ, గ్రామపంచాయతీ సేవలు, ఆర్టీసీ సేవలు, రిజిస్ట్రేషన్ సేవలు, ఇతరత్రా అమలు చేస్తున్న సేవలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందజేసి ప్రజా సానుకూల అవగాహన పెంచేందుకు కృషి చేయాలన్నారు. డిఐఈపిసి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నామనీ జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలియజేశారు. నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలు మేరకు, జిల్లాలో ఏడు పార్కులకు గాను ధర్మవరం నియోజకవర్గం మినహా పుట్టపర్తి నియోజకవర్గంలో కప్పల బండ, హిందూపూర్ లో కొట్టిపి, కదిరిలో ముత్యాల చెరువు, మడకశిరలో ఆర్అనంతపురం, రాప్తాడులో దాదులూరు, పెనుగొండలలో ఆరుఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుకుచర్యలు తీసుకోవడం జరిగిందని, అక్కడ భూమిగుర్తింపు ఇంజనీరింగ్ పనులు జరుగుతున్నాయని, పనులను వేగవంతం చేయాలన్నారు. విశాఖలో జరిగిన 2025 పార్టనర్షిప్ సమ్మిట్లో జిల్లాకు సంబంధించి ఎంవోయూ చేసుకున్న 12 యూనిట్ల ప్రగతిని కలెక్టర్‌సమీక్షించారు. వీటిభూమిపూజ, ప్రారంభోత్సవాలు చేపట్టేందుకు చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సిఎస్ వీడియో కాన్ఫరెన్స్లో ప్రస్తావించిన వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో రుణాలు అందేలా చూడండి

### జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**పుట్టపర్తి (కలెక్టరేట్) జనవరి 8, ప్రభాతవార్త**

పంటల సాగులో పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా రుణాలు సకాలంలో అందేలా బ్యాంకులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో 2026 27 సంవత్సరానికి జిల్లాలో సాగు చేయనున్న వివిధ పంటలకు అందించబోయే ఆర్థిక సహాయం, పంటల వ్యయ అంచనాలు, రైతులకు అందాల్సిన రుణ పరిమాణం, వడ్డీ భారం తగ్గింపు అంశాలపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలోని వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు విస్తీర్ణం, దిగుబడుల ఆధారంగా రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించి రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీకి పంపేందుకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా ప్రణాళికలు సిద్ధం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. జిల్లాలోని రైతులకు గిట్టుబాటు ధర, సాగు ప్రోత్సాహమే లక్ష్యం కావాలని.. ఆ దిశగా కార్యాచరణను అమలు చేయాలన్నారు. అభ్యుదయ రైతుల సూచనలు కూడా విధాన రూపకల్పనకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యనిర్వాహక అధికారి కె. సురేఖ రాణి, ఎల్డిఎం రమణ కుమార్, వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకర్లు, అభ్యుదయ రైతులు, పుట్టపర్తి సంఘం అధ్యక్షులు వెంకట రాముడు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యానికేతన్‌లో సంక్రాంతి సంబరాలు



కాకతీయ విద్యానికేతన్ లో ముగ్గులపోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలు

**ధర్మవరంటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**

పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్లో గురువారం సంక్రాంతిసంబరాలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో, రకరకాల పూలతో గొబ్బెమ్మ, భోగిమంటలు, పాలపొంగులతో అందంగా అలంకరించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అందరికి ఆకట్టుకున్నారు.అనంతరం విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు.. విద్యార్థుల నృత్యాలు, హరిదాసు వేషధారణ అందరిని ఆకర్షింపచేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపిసూర్యప్రకాశ్‌రెడ్డి, పద్మ,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజ ముద్ర పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ

**డి.హిరెహాళ్ జనవరి 8 ప్రభాతవార్త**



రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

అన్నదాతల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలనా దక్షతతో ముందుకు సాగుతోందని అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ భూ రీ సర్వే ప్రాజెక్టులో రాజ ముద్ర పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నిదర్శనమని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మెన్ హనుమంత రెడ్డి పేర్కొన్నారు. గురువారం డి. హిరెహాళ్ మండల పరిధిలోని సోమలాపురం సచివాలయంలో ఆయన మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, ఎంపీటీసీ మొండి మల్లికార్జున, రెవెన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రాజ ముద్ర పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచనల మేరకు రాజు ముద్ర పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ నేపథంలో మండల పరిధిలోని 16 పంచాయితీల్లోని 14 పంచాయతీల పరిధిలో భూ రిసర్వే పూర్తి అయిందని మరో నాలుగు పంచాయతీల్లో భూ వి సర్వే జరగాల్సి ఉందని ప్రస్తుతం దొడగట్ట, పులకుర్తి రెండు పంచాయతీల్లో భూ రీ సర్వే కొనసాగుతోందన్నారు. రాజ ముద్ర పాస్ పుస్తకాలు పంపిణీ లో భాగంగా మండలంలోని సోమలాపురం గ్రామపంచాయతీ నందు 530 రాజ ముద్ర పట్టాదారు పాసు పుస్తకాలను అన్నదాతలకు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గతంలో జగన్మోహన్ రెడ్డి ఫోటోను తొలగిస్తూ రాజముద్రతో బుక్కులను తయారుచేసి రైతుల సమక్షంలో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు శంకర్, గ్రామ అధ్యక్షుడు బసవరాజు, మాజీ కన్వీనర్ లు అంగడిరాజశేఖర, మకాశి వెంకటేశులు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దొడగట్ట రామాంజనేయులు, తెదేపాపీ నియర్ నాయకుడు భీమ లింగప్ప, వీఆర్వో, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## చిట్టీల పేరుతో ఉపాధ్యాయుడు మోసం చేశాడు

### నా డబ్బులు ఇప్పించాలంటూ సోషల్ మీడియా ద్వారా సీఎం, డిప్యూటీసీఎంకు ఊర్మిళ వేడుకోలు

**ధర్మవరంటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**



న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న దివ్యాంగురాలు ఊర్మిళ

చిట్టీల పేరుతో ఓ ఉపాధ్యాయుడు తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని పట్టణంలోని పార్థసారథి నగర్ కు చెందిన ఓ దివ్యాంగురాలు ఊర్మిళ ఆవేదన వ్యక్తం చేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. పార్థసారథినగర్ కు చెందిన ఊర్మిళ ఉన్నత చదువులు,అవసరాలకు తన తండ్రికి తెలిసిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు క్రిష్ణమూర్తి అనే ఉపాధ్యాయుడు దగ్గర చిట్టీ వేసిది. అయితే చిట్టీ పూర్తి అయిన తరువాత గత ఏడాది అక్టోబరులో డబ్బులు ఇస్తానని చెప్పారు. అయితే ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు. చాలా మందికి చిటీల పేరుతో వేయించుకున్న డబ్బులు ఇవ్వలేదని ఇటీవల తెలిసిందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడే ఇలా మోసం చేస్తే ఎలా అని దివ్యాంగురాలు కన్నీటి పర్యంతమైంది. కావున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీసీఎం పవన్కల్యాణ్ లు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె వీడియో ద్వారా వేడుకుంది.

## పంటల సాగులో యూరియా వాడకాన్ని తగ్గించండి

### పంటకోత ప్రయోగాలను పర్యవేక్షించిన ఏడిఏ

**బత్తలపల్లి, జనవరి 8 ప్రభాతవార్త**



కందిలో పంటకోత ప్రయోగాలను పర్యవేక్షిస్తున్న ఏడిఏ



తెగుళ్లు సోకిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న ఏడిఏ

రైతులు సాగు చేసిన పంటలలో యూరియా వాడకాన్ని తగ్గించు కొని అధిక దిగు బడిని పొందాలని ఏడిఏ లక్ష్మా నాయక్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని రామాపురం గ్రామంలో కంది పంటలో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు.ఈ సందర్భంగా లక్ష్మా నాయక్ మాట్లాడుతూ కంది పంట సాగు చేసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో కంది దిగుబడిని ప్రభుత్వం ద్వారా కందుల కొనుగోలు కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని రైతులకు సూచించారు. వేరుశనగ పంటను పరిశీలించి పంటకు ఆశించిన టిక్కా ఆకుమచ్చ తెగులు నివారణకు సాఫ్ రెండు గ్రాములు లేదా హెక్సా కొనజోల్ రెండు మిల్లీలీటర్లు లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని పేర్కొన్నారు.రైతులు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల పంట చీడపీడలకు తట్టుకునే సామర్థం తగ్గుతుందని,కనుక అవసరం మేరకే యూరియా ఉపయోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయఅధికారి ఓబిరెడ్డి,గణాంకఅధికారి కె.ఎల్‌లక్ష్మీ నరసింహశర్మ, రైతు సేవ కేంద్ర సిబ్బంది నాగార్జున,హరిప్రియ, రైతులు పాల్గొన్నారు.

## పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టుకున్నప్పుడే లక్ష్యాన్ని చేధిస్తారు

**ధర్మవరంటౌన్, జనవరి 8 ప్రభాతవార్త**



విద్యార్థినిలకు ఒత్తిడినుంచి ఎలా అదిగమించాలని వివరిస్తున్న వరంగల్ అధ్యాపకురాలు నాగలక్ష్మి

పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టుకున్నప్పుడే లక్ష్యాన్ని సాధించగలరని వరంగల్ కు చెందిన బీఈడీ లెక్చరర్ టీజేనాగలక్ష్మి విద్యార్థినిలకు సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో వక్తితత్వ వికాసం, పరీక్షల ఒత్తిడిని ఎలా అధిగమించడంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పరీక్షలలో భయాన్ని, ఒత్తిడిని అదిగమించాలని, ఎలా ప్రణాళిక బద్ధంగా చదవాలని అనే అంశాలను వివరించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి ఉన్నసందేహాలను, పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కొవాలో తన అనుభవం ద్వారా వివరించారు. ముఖ్యంగా చదువుపై ఏకాగ్రతను సాదించాలని, ఇతర విషయాలను అనవసరంగా దృష్టిలో ఉంచరాదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధికమిటి చైర్మన్ బండివేణుగోపాల్, ప్రిన్సిపల్ వనితావాణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

